# అంతర్జాతీయంగా
# మారిపోతున్న ప్రాధాన్యతలు

**బెంగళూరు, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి):** అంతర్జాతీయంగా ప్రాధాన్యతలు మారిపోతున్నాయని సిఎంఆర్ యూనవర్సిటీ ఏర్పాటు చేసిన సదస్సులో నిపుణులు అభిప్రాయపడ్డారు. అంతర్జాతీయ వేదికలపై తాజాగా వాణిజ్య కార్యకపాలకంటే వాతావరణ మార్పులు, జాతీయ భద్రత, మానవ హక్కుల అంశాలకే అధికంగా ప్రాధాన్యత లభిస్తోందని సదస్సు అభిప్రాయపడింది. అంతర్జాతీయ వాణిజ్య ఇండెక్స్‌ను అప్‌డేట్ చేయాల్సిన అవసరం ఉందని ఇ-కామర్స్, వాణిజ్య డిజిటలీకరణ తో సమూలాగ్ర మార్పులు సాధ్యమని పేర్కొంది. సిఎంఆర్ యూనివర్సిటీకి చెందిన లీగల్ స్టడీస్ ఏర్పాటు చేసిన ఈ అంతర్జాతీయ సదస్సును ఉద్దేశించి ప్రముఖ వాణిజ్య నిపుణులు డాక్టర్ రాజ్ భలా, డాక్టర్ పీటర్ బెన్‌డెన్ బాష్‌లు ప్రసంగించారు. మన దేశ ప్రాంతీయ వ్యాపార ఒప్పందాలు అంగీకారం పొందేలా భారతీయ వాణిజ్య కంపెనీలు చురుకైన పాత్రను పోషించేలా కృషి జరుగాల్సి ఉందన్నారు.